AR

కోడలికి కథతెచ్చిన ముప్పు

'పోస్టు' అన్న కేక వినటంతోనే, చేతిలో పని వదలిపెట్టి, వాకిట్లోకి పరుగెత్తింది సుమిత్ర.

రెండు మూడు కార్డులు, ఒక కవరుతో పాటు, వారపత్రిక కూడా ఒకటి ఇచ్చి వెళ్ళాడు పోస్టుమన్.

పత్రిక పోస్టులో వచ్చేసరికి ఆశ్చర్యపోయింది సుమిత్ర. 'ఇదేమిటి? పత్రిక పోస్టులో ఎందుకు వచ్చింది. తమకు ఎవరూ చందాదారులు లేరే! మరి ఎందుకు వచ్చింది. తనకు తెలీకుండా ఆయనగారు పత్రికకు చందా కట్టలేదు గదా! అయ్యో అంత మాత్రం కూడాదా? ఎంతసేపూ ఆ ఆఫీసు కాగితాలే ఆయన ప్రపంచం, ఇంట్లోఉన్న కాస్తపైనా, ఒక మంచి, మాటా, పలుకూ ఏమీలేదు. ఆ సమయం ఆ ఫైల్సులో మునిగి పోవటమే ఆయనకు పరమానందం. తను ఆ మూగబోము భరించలేక, "ఏమండీ! కాస్త ఏవైనా మేగజైనులు రెండు తెప్పిద్దురూ, మరీ ఏమీ తోచటంలేదు" అన్నది.

ఎస్. ఎస్. ప్రసూన

"ఆ! అదొక్కటే తక్కువ, ఉన్నపనే చేసుకు చేందుకు తీరుబడి లేదంటావు, ఇంకా పుస్తకాలు ఎందుకూ చదవగ. ఈ ఆడవాళ్ళకు డబ్బు ఏవిధంగా ఖర్చు పెట్టుదామా అన్న ఆలోచన తప్ప ఇంకోటి తోచదు" అని ఒకటికి రెండుసార్లు తనని తన కోరు మూయించారు. అల్లాటిది, తనకు తెలీకుండా చందా కట్టారనుకోటమే హాస్యాస్పదం, మరి పత్రిక ఎట్లా వచ్చింది? ఆలోచిస్తూ పేజీలు తిరగవేస్తున్నదల్లా, ఒకచోట హఠాత్తుగా ఆగిపోయింది సుమిత్ర. చక్కని పిన్నికతో అచ్చయిన కథ, క్రిందుగా తన పేరు చూసి నిస్తేజురాలైంది. మొదట్లో ఎవరోలే అనుకున్నది. కానీ ఇంటిపేరు కూడా తనదే వయ్యే, కాదనుకునే టట్లా? మరి తను వ్రాయందే తన పేరుతో ఎట్లా పడింది. అయినా కథేమిటో చూద్దామని చదవటం మొదలుపెట్టింది.

మొదట్లో అయోమయంగా ఉన్నా, రాను, రాను కథ మంచి మిగువైన సన్నివేశాలతో పతాకాలన్ని రేకెత్తిస్తూ రఘురీ వేగంతో సాగింది. సగం చదివేసరికి, ఒక్కసారి కుదుపు కుదిపినట్లుగా ఆగిపోయింది. మనస్సులో ఏదో మెరుపు మెరిసినట్లయి, చక్రాలంతలేని కళ్లు మరింత విశాలమయి కథవేపు తదేకంగా చూస్తోంది. నిజమే! తను వ్రాసిందే ఈ కథ, ఆనందాశ్చర్యాలలో ఉక్కిరిబిక్కిరైపోయింది. గతస్మృతులన్నీ కళ్ళముందు గిరగిరా తిరిగినయ్యి. బాబాకు రెండు సంవత్సరాలక్రిందట, తన పెదనాన్న కొడుకు మురళి ఇక్కడ బి. ఏ చదువుకుంటూండేవాడు. మురళికి చదువుమీదకన్న, కవిత్వం మీద ఎక్కువ మోజుగా ఉండేది. ఎప్పుడూ ఏదో వ్రాస్తూనే ఉండేవాడు, కానీ పాపం అతని కష్టానికితగ్గ ఫలితం ఉండేదికాదు. వ్రాసిన కథలన్నీ సురక్షితంగా అతనివద్దనే ఉండేవి. అతను విసుగు, విరామం లేకుండా వ్రాసిన ప్రతి కథా పత్రికలకు పంపటం, అవి మూడోనాటికి తిరిగి రావటం పరిపాటి అయిపోయింది. అయినా మురళిలో నిరుత్సాహం గోచరించేది కాదు. పైగా, మహా రచయిత లందరూ మొదట్లో ఇల్లా నిరాదరింపబడినవారేనని, తనకు కూడా ఎప్పటికయినా వారి పక్కన చోటు లభించకపోదని వెర్రి ధైర్యంతో వ్రాస్తూఉండేవాడు. తనకు మాత్రం మురళిని చూస్తే జాలిగానూఉండేది, నవ్వుగానూ ఉండేది. ఒకసారి మురళితో వాదిస్తూ, ఇల్లాటి చెత్తకథలు ఏ ఆడపిల్లయినా ఎడంచేతో వ్రాసిపారేస్తుందని అతనితో సవాలు చేసింది. అతనూ తనూ పందెం వేసుకుని చెరోకథ వ్రాసి పత్రికకు పంపారు. మురళి కథ మూడోనాటికల్లా అతనివళ్ళో వాలింది. తన కథ తిరిగి రాసూలేదు, అచ్చూ అవలేదు. ఏ సమాచారం తెలీక, నిరుత్సాహపడిపోయింది. ఎప్పటికయినా ప్రచురణ అవుతుందేమోనని కొన్నాళ్లు ఆశతో ఎదురు చూసింది. తరువాత, తరువాత ఆ సంగతి ఇద్దరూ మర్చిపోయారు. మురళి ఇక్కడి నుంచి వెళ్ళిపోతూ, తనకు కూడా రచనా పిచ్చిని కాస్త అంటగట్టి వెళ్ళాడు. ఆ ఉత్సాహంలో తను ఏవేవో కొన్ని రచనలు చేసినా మొదటి కథ మొట్టిన మొట్టులో, తక్కినవి తిరిగి పంపాలనే ఉత్సాహమే కలగలేదు. అవి పంపటం, కర్మంజాలక తిరిగివస్తే కలిగే పరాజయం, వీటన్నిటికన్నా పంపకుండా తన దగ్గరే ఉంచుకుంటే అదో తృప్తి, అని తనను తాను ఊరడించుకుంటున్నది.

కాలచక్రంలో రెండు కాలెండర్లు మారిపోయాయి. సంసారపు బరువు బాధ్యతలమీద కక్కి కూర్చుని కదను తొక్కేసరికి అన్ని సరదాలూ అడుగున పడిపోయాయి. మళ్ళీ ఇన్నాళ్ళకు మరుగుపడిన మమతలన్నీ చెలరేగి తీసుకువచ్చింది కథ. నిజంగా ఇది తను వ్రాసిందే, సందేహంలేదు. అందులో ప్రతి సన్నివేశమూ తన కల్పితమే, ఎంత అందమైన కథ! ఆ కథ సంగతే తను మర్చి

పోయాక ఇన్నాళ్ళకు. ఇది అచ్చు కావటమే ఆశ్చర్యంగా ఉన్నది. ఆలస్యం అయితే నేం గాక, తన ప్రథమ ప్రయత్నం వ్యర్థం కాలేదు. ఆనందంతో, గర్వంతో కళ్లు మిలమిల లాడి కయ్యి. పదే పదే కథ చదువుతోంది. పది సార్లు పేజీ చూచుకుంటోంది. అవ్యక్తమైన అనుభూతితో తేలిపోతోంది సుమిత్ర.

ఆయన ఇదిచూసి ఏమంటారో? తన సింహాసనంపై తిమీద విపరీతమైన అలసభావం ఆయనకు. మరి ఇది చూశాక తన భావాన్ని తప్పకుండా మార్చుకుంటారు. పైగా తనను ఎంతగానో అభినందించి, ముందు ముందు, ఇంకా మంచి మంచి రచనలు చెయ్యటానికి తగినంత ప్రోత్సాహాన్ని కూడా ఇస్తారు. ఈ కబ్బుతో ఆదరపడుచు శారద మొహం తెల్లపడాల్సిందే. అ క్షమాపణం తన చదువు సంస్కారాల్ని గురించి కించపరుస్తూ ఉంటుంది. ఇప్పు డేమంటుందో చూడాలి.

సుమిత్ర హృదయంలో ఆనందపు తెర టాలు ఉవ్వెత్తుగా లేచి పడ్తున్నయ్యి. ఇల్లం తా బొంగరంలాగా తిరుగుతున్నది. చేసిన పనే చేస్తున్నది. నిమిషనిమిషానికి పత్రిక చూస్తోంది. అందులో తన పేరు చూచుకుని సంతోషంతో పరవశించిపోతోంది. ఆయన గారు ఇంకా ఆఫీసునుంచి కాలేజీకూ అని తొందరపడుతోంది. ముందుముందు ఇంత కంటే మంచి కథలు వ్రాయాలని, అప్పుడే కొత్తకథలకు ప్లాటు ఆలోచించుకుంటోంది. ఉత్సాహం వసంతఋతువై, కోరికలు కొత్త చిగుళ్ళు తొడిగేయి.

తను ప్రథమ రచన అచ్చయిన రోజున కలిగే ఆనందం ప్రతి రచయితకూ అనుభవైక వేద్యమే. ఇతరులు ఆ ఆనందాన్ని ఊహించ లేరు. తను కష్టియుష్టులన్నీ భారపోసి పృజించిన రచన అతిఉత్కృష్టమైనదిగానీ, పేలవమైనదిగానీ, తరతమభేదాలు లేకుండా సృష్టికర్తకు అపూర్వానందాన్ని సమకూరుస్తుంది. సుమిత్ర పోజులు గాలిలో ఊలిపిరి కాగితాల్లాగా తేలిపోతున్నయ్యి.

* * *

ఆనందపు టలల్లో తేలిపోయిన సుమిత్ర కాలగమనాన్నే గమనించలేదు.

"అమ్మా! నీ ఉప్పులాయి మూలా, ఇదే మన్నా కానుకలే బుద్ధులేవా అంటు కొనరం చేసే పిల్ల దిగవా! ఆ మూర్ఖంగ మూ, భయమూ ఉండక్కరలా. ప్రొద్దుగాలిపో యింది గదా! ఇంకా పడుక్కుంటీలో, మగ కాయుపట్లే కూర్చుని ఏమిటా చదువులు? కూర్యోగాకా! మా రోజుల్లో ఇల్లా ఎరుగు న్నామా! అత్తంటే అదురు, అడబిడ్డంటే బెదురూ, పడిమంది పిల్లలు తల్లి అయినా బోయేది కాదు. ఈ రోజుల్లో ఇప్పాలి, పుట్టెకట్టెక మొగుణ్ణే మొట్టుకున్నారు. ఇక అత్తమాంక అదుపుక్కుతిరాల్సిందే!"

పెత్తనాలమీది కచ్చిక అత్తగారి

కోడలికి తెచ్చిన ముప్పు

పంచాంగం విప్పటంతోనే ఉలిక్కిపడి లేచింది సుమిత్ర.

కుంపటి రగిలించి, ఎచరు పెట్టి, బిందె తీసుకుని బావిదగ్గరికి వెళ్ళింది. నూతిలో నీళ్లు నిశ్చలంగా ఉన్నయ్యి. నీళ్ళల్లో తన ప్రతి బింబం నవ్వినట్లయింది. "నవ్వూ, నవ్వూ, నవ్విన నాపచేనే పండిందట. ఇహ చూసుకో మన ప్రతిభ. పత్రికలన్నీ మోగిపోవాల్సిందే" అనుకుంటూ గర్వంతో గభాల్న చేదనూతిలో వేసింది. ఆ చప్పుడికి బాదం చెట్టుమీద ఉన్న పిట్టలు కిచకిచ మంటూ ఎగిరిపోయినయ్యి.

అప్పుడే కొడ్లోకి వస్తున్న శారద "కట్టెయ్యవమ్మా నుగ్రాన్ని. నీ అదిరిపాటంతా ఆ చేదమీద చూపించకు. రోజూ చేద కొనటానికి మీ పుట్టింటివాళ్ళిచ్చిన ఆస్తి ఇక్కడ మురిగిపోవటం లేదు" అంటూ దగ్గరగా వచ్చి, "అయితే వదినా తమరింత ప్రయోజకులని మా కిదివరకు తెలియదమ్మా! నువ్వుమాకన్న తెలివి కలదానివి అయితే కావచ్చుగానీ, మా పరువుమర్యాదలు పడిపోకుండా చూడు. నీకు పుణ్యం ఉంటుంది" అని తనఆడబిడుచు అధికారాన్ని ఒక్క చూపులో విసిరి, గిరుక్కున లోపలికి వెళ్లింది.

తెల్లబోయి చూస్తున్న సుమిత్ర అంత లోనే తెప్పరిల్లి మ్లానవదనంతో నీళ్ళబిందె తీసుకుని వంట ఇంట్లోకి వెళ్లింది. పొద్దు ట్నుంచీ తను అనుభవించిన ఆనందానికి, ఆడ బిడ్డ మాటలు విఘాతం కలించినట్లుగా ఫీల యింది. ఎంతయినా ఆడబిడ్డగదా! వదిన గార్ని ఎల్లా మెచ్చుకుంటుందిలే! అని సరి పుచ్చుకుని, పనిలో నిమగ్నురాలైంది.

హాల్లో శారద బాళ్ళమ్మగారితో అం టోంది:

"అమ్మా! చూశావుటే నీ కోడలు ఘన కార్యం! మిడిమిడి జ్ఞానంతో అవిడో కథ వ్రాసింది. రాసింది రాసినట్టుండక అందులో అంతా నా స్నేహితురాలు పార్వతి గురించే వ్రాసింది. ఇక నేను ఏమైనా తలెత్తుకు తిర

మనుషుడు— కాతయ్యా!
రేపు నా పుట్టిన రోజు.
కాత— అన్నట్టు నేను
పుట్టిన రోజు అదేరా.
మనుషుడు—అయితే మనం
ఇద్దరం కవల పిల్లలమా,
కాతయ్యా?

—తుమ్మగంటి కాశ్మీర్ (పరిషత్తు)

గాలా వద్దా! ఆ అమ్మాయి సైలాను చీరెలు కట్టుకుంటేనూ, లిప్‌స్టిక్కులు పెసుకుంటేనూ, ఈవిడగారి సొమ్మేంపోయింది? ఆ దిక్కు మాలిన రాతలు రాయకపోతే ఎవడేడిచాడు? సాయంత్రం కాలేజీనుంచి వస్తూ, ఇల్లా బాళ్ల బాకిట్లో అడుగు పెట్టాకో లేదో, పద్మ, పార్వతి కలుగురూ చుట్టుముట్టి, 'ఏమ్మా! ఒక్క పార్వతినే పత్రికలోకి ఎక్కిస్తే తృప్తిగా లేదేమో, మమ్మల్ని గురించికూడా మీ వదినతో చెప్పి వ్రాయించకపోయావూ?' అని వాలుగు మాటలూ అన్నారు. నా తల భూమిలోకి వంగిపోయిం దంటే నమ్ము" కారస్థాయిలో అంటోంది.

అంతలో అత్తగారు చరచర వచ్చి, "అవునే సుమిత్రా! నీకిదేం దుర్బుద్ధి! నీ పనేదో నువ్వు చేసుకుని గుట్టుగా ఉండక ఆ దిక్కుమాలిన రాతలేమిటే? వంటఇంట్లో కూర్చునేదానివి నీకేం? చేసేపని చల్లగా చేసి ఊరుకున్నావు. నలుగుర్లో తిరిగే పిల్ల గదా! జాని పరువేమన్నా ఉండాలా! అయినా జానిన్నే హీరురాలిగా నీకెందుకే? బాళ్ళ అంతరమేమిటి, మన అంతరమేమిటి? బాళ్ళను విమర్శించగలిగేంతదానివి అయా వుగా! కాదు కాని, నీ పేరూ లేమిటో కనుక్కుంటా. అదుగు, ఆజ్ఞ లేకపోతే అడుగుక్కుతిని పోవాల్సిందే" బడబడా అనే ప్రోంది అత్తగారు.

తలొంచుకుని బంగాళాదుంపలు తరుగు తున్న సుమిత్ర కళ్లల్లో కారు మొయిళ్ళు క్రమ్ముకున్నయ్యి. నీళ్ళు చల్లిన పాలపొంగు లాగా ఉత్సాహమంతా చల్లారిపోయింది. ఇక వారు వచ్చాక ఇంకెంత గొడవ జరుగు తుందో మని భయపడుతోంది.

తనువ్రాసినకథలో విచ్చలవిడిగా తిరిగే పార్వతిపాత్ర ఉన్నమాట నిజమే! కానీ శారద స్నేహితురాలు పార్వతినే దృష్టిలో ఉంచుకుని, ఆపాత్ర చిత్రీకరణ జరగలేదు. అసలు శారద స్నేహితురాల్ని తను చూడను కూడాలేదు. అయినా ఇది ఎన్నో రోజుల క్రిందట వ్రాసినకథ. కానీ తనమాట నమ్మే వెధవు లే?

ఏదోవిధంగా తనను కించపర్చటానికి ఇదో సాకు కొరికింది. అంతకంటే ఏమీ లేదు. ఈపాడుకథ అచ్చు కాకపోయినా బాగుం డేది. కుమిలిపోతోంది సుమిత్ర.

మరది సత్యం, కుడిగాలిలాగా మాకుసం వచ్చి. 'ఘనతనహించిన శ్రీ శ్రీ శ్రీమతి వదిన గారూ! మీకిదే మా అభినందనాలు, బాలా సేలవంగా, ఇంత గొప్పగాఉన్నకథ నే నిది వరకు చదవలేదుసుమండీ. అవునుగానివదినా, మీపు తుకథ ఎవరు వ్రాసిపెట్టారో తెలుసు కుని చంతోషించాలని తుడీసుడీ ఆశయం" అంటూ, తనంత విట్టీగా మాట్లాడినందుకు తననుతానే అభినందించుకుని ఘుజాలుఎగరేసి వచ్చాడు.

సుమిత్ర ఏమీ జవాబుఇవ్వదల్చుకోలేదు. ఈరోజు జరిగిన ఆశాభంగం జీవితంలో మరుపురానిది. వచ్చే కన్నీళ్ళనుఆపుకుంటూ, బాబిగాడులేచి ఏడుస్తుంటే ఉయ్యాలదగ్గరకి వెళ్ళింది. నాన్నా నువ్వయినా అమ్మను అర్థంచేసుకుంటావు కదూ! అంటూ చిట్టి పాపను గుండెలకు అదుముకున్నది.

'అమ్మా! నీబాధ నాకు తెలుసునమ్మా' అన్నట్లుగా,-చిన్నిచిన్ని చేతులతో తనచెంపలు రాస్తూ తనకళ్ళల్లోకి చూసిచూసి నవ్వు వొలకపోశాడు పాపాయి!

పాంగులువారినమాతృత్వంలో అన్ని ఆవేదనలు అణగిపోయాయి.

భోజనాలదగ్గరకూడా శారద ఏదో అంటూనేఉన్నది. వంటకాలు బాగులేవని అత్తగారు గుణుగుడు. "వదినా! తమరు అస్తమానం ఆ పెత్తపుస్తకాలు చదవటం, అంతకన్న పెత్తకథలు వ్రాయటం మానివేసి, పాకశాస్త్రాన్ని బట్టీపట్టారంటే, కాస్త మమ్మల్ని బ్రతికించినవారవుతారు," అని మరది సత్యం వ్యంగ్యసమ్మిళితమైన హాస్యపు విసుర్లు; వీటన్నిటికి సుమిత్ర అతీతంగానే ఉండిపోయింది. మూర్తి మాట్లాడకుండా భోంచేసి వెళ్ళిపోయాడు. అన్నయ్య తన తరఫున వకాల్తా పుచ్చుకోనందుకు శారద ఉక్రోషపడ్డా, వదినను కూడా సమర్థించలేదని తృప్తిపడింది.

* * *

"సుమిత్రా!" పిల్చాడు మూర్తి.

భర్త పిలుపు విని, పక్కలు సర్దుతున్న సుమిత్ర తలెత్తి చూసింది. ఆ కళ్ళల్లో కెంపు జీరలు చూసి ఉలిక్కి పడింది.

ఏమిటన్నట్లు, మౌనంగా సేచూసి మూర్తి దగ్గరికివచ్చి నిలబడింది.

"నువ్వాకథ అల్లా ఎందుకు వ్రాశావు?"

.....

"వ్రాశావే అనుకో, అయినా తాసిల్దారు గారి అమ్మాయి పార్వతి ప్రసక్తి ఎందుకు రావాలి? వాళ్ళకు కోపంవస్తే ఏమైనా చెయ్యగలరు. మనఅంతస్థు ఏమిటో ఆలోచించే వ్రాశావా?"

సుమిత్ర మనస్సు చిన్నబోయింది. పొద్దున్నుంచీ తను అనుకున్నదేమిటి? ఆడబిడ్డ, మరది కాకపోయినా, భర్తఅయినా తనను ఎంతో అభినందిస్తాడని ఉవ్విళ్ళూరింది. కానీ చివరికి ఇల్లా అందరి ముందూ ముద్దాయిలా నిలబడాల్సివచ్చింది. ఎప్పుడో సరదాగా ఏదో కథ వ్రాయటం, అది చీకట్లో మగ్గిపోయి చివరికి ఎట్లాగో వెలుగులోకి రావటం, దాన్నిగురించి ఇంతదుమారం లేవటం, సుమిత్రకు ఇదంతా కలలాగా కన్పిస్తోంది. పెద్దపని ఒక్కకథనుగురించి ఇంతగొడవ జరగటమేమిటి? తెల్లారి లేచిందగ్గరినుంచీ అనేకమైన కథలు, వ్యాసాలు పుట్టుకొస్తూంటాయి. అందులో కొన్ని

సర్కార్స్ పాలిటెక్నిక్

(లోగడ సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ అని పిలువబడినది)

మచిలీపట్నం (స్థాపితం: 1956)

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్ (ఓవర్సీస్ డ్రాఫ్ట్స్‌మన్) మెకానికల్, ఎలక్ట్రికల్ శాఖలలో లోయర్ హయ్యర్ గ్రేడ్ కోర్సులు సిటి అండ్ గిల్డ్స్ (లండన్), ఎ.ఎం.ఐ.ఎం.ఐ.(లండన్), ఆటోమోబైల్ (మోటార్) పరీక్షలకు, రేడియో ఇంజనీరింగ్ పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుతున్నది. కనీసార్హత ఎస్.ఎస్.ఎల్.సి. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్ర రాష్ట్ర ఇంజనీరింగ్ సర్వీసులలో నుంచి ఉద్యోగములు గారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలు గల అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపించబడుతూ రాష్ట్ర మంతటిలో హెచ్చు ఫలితములను, ఫస్టు క్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ఆంధ్రప్రదేశ్ లో ఈ కోర్సులు ఇదివరకు ఏర్పరచబడి యుండలేదు. ప్రాస్పెక్టసు అప్లికేషన్ ఫారంలకు ఒక రూపాయి ప్రిన్సిపాల్ కు పంపండి.

శ్రీ పి. హరిబాబు, ఎ.ఎం.ఐ.ఎస్.ఇ., వైస్ ప్రిన్సిపాల్.
,, టి. ఎస్. కృష్ణమూర్తి, బి.ఎస్.సి., డి.ఎమ్.ఐ.టి., ఎమ్.ఎస్.ఎ.ఇ. (అమెరికా)
,, టి. ఎస్. నారాయణ, బి.ఎస్.సి., డి.ఎమ్.ఐ.టి., (ఎలక్ట్రానిక్స్)
,, ఎ. వి. సుబ్బారావునాయుడు, రిటి అసిస్టెంట్ ఇంజనీర్.
,, డి. సుబ్బారావు పంతులు, రిటి హైవేస్ సూపర్ వైజర్.
,, పి. విఠల్ బాబు, లెక్చరర్.

ఎస్. వి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ.,
ప్రిన్సిపాల్, రిటి సూపరింటెండింగ్ ఇంజనీర్.

పాత్రలు అక్షరాలా మనల్ని పోలిఉంటయ్యి. అంతమాత్రానికే ఉలిక్కిపడి బుజాలు తడువుకోటంలో అర్థంలేదు. మనల్ని వెలుగు బాటల్లోకి నడిపించేవి, ఆదర్శమైన పాత్రలు మనకళ్ళలో ఉంచుకుని, లేని వాటిని ఆశ్రయించుచదువుకుని మర్చిపోవటమే శ్రేయస్కరం. లేకపోతే మన మనస్సంతా రక్కిన పొదలాగా తయారయి ఇతరులకూడా కంటకప్రాయమవుతుంది. అయినా నేను ఏమీ ఎరగను మొర్రోఅన్నా వీళ్లు వినిపించుకోలేమిటి? సుమిత్రకు అందరిమీదా కసీ, కోపమూ కలిగాయి. కానీ తనేమి చెయ్యగలదు! రుద్ధమైనకంఠంతో, "మీరు, మీరు

కోడలికి తెచ్చినముప్పు

కూడా ఇల్లా గే అంటారాళ్ళ" అసహాయంగా భర్తవంక చూసింది.

"సుమిత్రా! మనంఅనేకపనులుచేస్తూంటాం. కొన్నిపనులు మనకు తెలీకుండానే మనచే చెయ్యబడుతుంటాయి. తెలిసిచేసినా, తెలీక చేసినా ఆ చేసినపనికి సత్ఫలితాలు, దుష్ఫలితాలు, ఆ చేసినవ్యక్తి స్వీకరించక తప్పదు. నేనీపని బాగు తెలీక నేచేశాను అన్నంత మాత్రాన తప్పు, తప్పేగానీ, ఒప్పేలా అవుతుంది? మనం సాంఘికజీవులం. మన మర్యాద నిలుపుకుంటూనే ఇతర్ల మర్యాద గూడా నిలపటం మనబాధ్యత. లేకపోతే సమాజంలో మనకు ఎటువంటి స్థానం ఉంటుందో ఆలోచించు. అందులో మనకన్న పైఅంతస్థులోఉన్నవార్ని గురించి మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. డబ్బు గలవాళ్ళు తలుచుకుంటే ఏమన్నా చెయ్యగలరు. పరే జరిగిందేదో జరిగిపోయింది. ఇక నుంచయినా జాగ్రత్తగా ఉండు."

స్టేజిమాద ఉపన్యాసం ఇచ్చినట్లుగా, గబ, గబ బాలుగు ముక్కలు అనేసి, అక్క-

గులాబి పూల వర్షం

ఒక పౌను గులాబీల నూనె తయారు చేయుటకు
సుమారు 4000 పౌనుల గులాబీ పుష్పాలు
కావాలి.... కాని మనోల్లాస కరమైన గులాబీ పూల వర్షం వలె
హాయి గొలుపుటకు మీకు కావలసిందల్లా ఒక గోద్రెజ్
నం. 1. సబ్బు బిళ్ళ. గులాబీల మనోహరమైన
తమ్మని పరిమళము దివ్యముగా తిరిగి వళ పర్చు కోబడి
సబ్బులలో రాజా యనదగు ఈ సబ్బు యందు
యంత్ర మూలమున ఇమడ్చ బడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక
యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన
అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతో పాటు
ఈ మొదటి తూరగాయల నూనె టాయిలెట్ సబ్బు యందని
పాంప్రధాయంగా పరిశుభ్రపర్చునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని
లక్షణములను ఇంకా ఎక్కువగా వృద్ధిపొందింపజేసినది.

గోద్రెజ్
నం. 1. టాయిలెట్ సబ్బు
పెద్ద—పైజు

అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశీ

గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నము

డితో తనబాధ్యత తీరిపోయినట్లుగా, కాగితాల్లో మునిగిపోయాడు మూర్తి.

సుమిత్రకు ఎంతో విచారం కలిగింది. చెయ్యని తప్పుకు దండించబడుటం ఎంత బాధాకరం? కళ్ళల్లోంచి జలపాతాలు దూకుతున్నయ్యి. కనీళ్ళద్వారా తన అసమర్థతను భర్తకుందు వ్యక్తపర్చటం ఇష్టంలేక, కిటికీ దగ్గరికి వళ్ళి నిశ్శబ్దంగా కళ్ళు వొత్తుకుంటూ నిలబడింది.

* * *

అప్పుడే తొమ్మిదిన్నర అయింది అనుకుంటూ ఆఫీసుకు వెళ్ళటానికి హడావుడిగా డ్రస్సు చేసుకుంటున్నాడు మూర్తి.

సుమిత్ర వచ్చి భర్తకు ఏదో చెప్పబోయి, మళ్ళీ ఏమంటాడోనని భయపడుతూంది.

భార్య ఏదో చెప్పాలని వచ్చిందని మూర్తి గ్రహించినా ఏమిటని అడగలేదు. ఇక తప్పదనుకుంటూ,

'ఏమండీ'? అన్నది.

ఏమిటన్నట్లు ఊరిమి చూశాడు.

"బాబుకు పాలడబ్బా కావాలి" వినీవినపడనట్లు అన్నది సగంమాటలు గొంతులోనే ఉండిపోయాయి.

"హూ! అంతేనా ఇంకా ఏమన్నా కావాలా? వాడికి పాలడబ్బా, నీకు రంగు దారం విచ్చెలు, శారదకు జార్జెట్టు చీరెలు, సత్యానికి ఇంకోటి, అందరికీ అన్నీ కావాలి, ఏమీ అక్కర్లేంది నాకు వక్కడికే. వచ్చే రెండొందలూ ఏ మూలకీ చాలవు. దిక్కుమాలినసంసారం, నేను కంటికి కనిపిస్తున్నంత వరకూ, అందరికీ అన్నీ అవసరాలే! నేను ఏ గంగలోనైనా దూకితే అన్నీ వదిలిపోతాయి. నన్ను ఊరితీసినాఒక్క నయాపైసా లేదు నాదగ్గర. ఏమన్నా ఏడవండి." విసురుగా వాకిట్లోకి నడిచాడు మూర్తి.

గోడకు అంటుకుని శిలా విగ్రహమైపోయింది సుమిత్ర.

నెలతిరిగేసరికి వందలకు వందలూ ఖర్చైపోతయ్యి, చంటివాడికి ఒక్క పాలడబ్బా తేవటానికి ఇంత ఇదా! కన్నతండ్రికి ఇల్లా ఉంటే ఇక పైవాళ్లు ఎన్నైనా అంటారు. ఇంత కఠినాత్ములకు, ఆ భగవంతుడు పిల్లల్ని ఎందుకు ఇస్తాడో కదా! ఆ వేదనపడిపోతోంది సుమిత్ర. ఉయ్యాల్లో పాపాయి గుక్కపట్టి ఏడుస్తున్నాడు. తనేమి చెయ్యగలదు. ఒట్టి అసమర్థురాలై పోయింది. తన దగ్గర రాగికానీ అన్నా ఉండనివ్వరు. పోనీ ఎవరన్నా అడుగుదామన్నా ఎవరుఇస్తారు, ఇస్తే తీర్చే విధానమేమిటి! ఆలోచనలతో రేగిపోతూ, పాపాయిని బుజాన వేసుకుని తిప్పుతోంది.

వాకిట్లో పోస్టుమన్ తన పేరు అడుగుతున్నాడు. నెలరోజులక్రిందట పత్రిక రావటం, అంగులో తనకథచూసి, ఇంట్లో జరిగిన గొడవ, అంతా కళ్ళముందు తిరిగింది. మళ్ళీ ఏం కొంపమీదికి తెచ్చావు బాబూ, అనుకుంటూ వాకిట్లోకి వళ్ళింది. "మీకు మనియార్డరు ఉన్నదండీ" అంటున్నాడు పోస్టుమన్. తనకు మనియార్డరా? విస్తుపోయింది సుమిత్ర. తనకు డబ్బుపంపేవాళ్ళెవరు! కూపనుతీసుకు చూసింది. పత్రికాఫీసునుండని, అది తనరచనకు పారితోషికమని తెలుసుకున్నది. ఎంతో సంతోషపడింది. భగవంతుడు ప్రత్యక్షమయి తనకు వరమిచ్చినంత ఆనందపడింది. గబగబా సంతకంచేసి, రెండు పదిరూపాయలనోట్లు తీసుకుని, ఉయ్యాలదగ్గరికి పరిగెత్తింది.

"బాబూ, నాకన్నతండ్రీ, నీకోసం దేవుడు డబ్బుపంపాడురా! నోరులేని పసిపాపల్ని భగవంతుడు అన్యాయం చెయ్యడురా, నాన్నా! ఇన్ని పాలడబ్బాలు కొనుక్కోవచ్చు, నీ చిన్నారిబొజ్జ 'అమ్మా! ఆకలే'అని విడవక్కరలేదు", అంటూ పాపాయిమీద ముద్దులవర్షం కురిపించింది.

సాయంత్రం, ఆఫీసుచుంచి వస్తూ మూర్తి పాలడబ్బా తేలేదు, సుమిత్ర అడగనూలేదు; అత్తగారే అన్నది.

"మీ ఆవిడకి ఎక్కణ్ణుంచో డబ్బు వచ్చిందిరా బాయనా! ప్రక్కవాళ్ళ అబ్బాయిని పంపి పాలడబ్బాలు తెప్పించుకున్నది. ఏమిటో సత్యకాలందాన్ని కనక, ఇల్లాటి చాటు మాటుపనులు చూస్తూంటే కష్టంగా ఉంటుంది." అత్తగారి ఈ మాటతో సుమిత్రకు కోపంవచ్చింది.

"ఇందులో చాటు, మాటుగా, నేను చెయ్యరానిపనేమీ చెయ్యలేదు. ఊరికే అనబోకండి, పట్టిగా కనుపిస్తున్నదానికి ఇన్ని మాటలెందుకు? పత్రికనుంచి డబ్బువచ్చిం"దని చెప్పుతూ కూపను తెచ్చి మూర్తికి ఇచ్చింది.

"నా కెందుకు చూపటం? సంపాదన పరుగాలివి అయావుగా! సంపాదించుకో! ఇంక నీకు నా లెక్క ఏమిటి?" విసుగ్గా అన్నాడు మూర్తి. సుమిత్రకు పౌరుషం వచ్చింది. నిజమే! తను సంపాదించగలిగితే మూర్తి ఇంతతేలిగ్గా అనగలిగేవాడా? ఏమైనా తనుకూడా ఎంతో కొంతసంపాదించగలగాలి. నెలకు పదిరూపాయలు వచ్చినా, తన కనీస అవసరాలు తీరుతయ్యి. కానీ తనే విధంగా సంపాదించగలదు! సుమిత్రలో పట్టుదల పెరిగింది. తన చేతనైన మార్గాన్నే ఎన్నుకున్నది. సుమిత్రలో అణగిపోయిన ఉత్సాహం పెల్లుబికింది.

* * *

ఇప్పుడు నెలకు ఒకటి అయినా సుమిత్ర పేరున, రచనలు వెలువడుతున్నయ్యి. సుమిత్ర రచనా వ్యాసంగానికి అత్తగారూ, ఆడబిడ్డా కథలా విఘాతం కలిగించటానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. సుమిత్ర వీటన్ని

* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అధిక బాధలు పడే స్త్రీలకుబాధలన్నీ తొలగించును పొడా : రు. 3
స్పెషల్ : రు. 5 అదన స్పెషల్ : 8/-
ఇంగ్లీషునే వ్రాయండి.
DEVEE & Co (M-1) LAL GUFTA-49.

జీనీ లక్ష్యపెట్టటంలేదు. ఏదో ఒక టైములో తీరిక చిక్కించుకుని రాసుకుంటోంది. చివరకి, పాపాయిని కాళ్ళమీద పడుకోపెట్టుకుని జోకొట్టుతూ, అర్ధరాత్రులు కూర్చుని రాయటానికికూడా అలవాటుపడింది. మూర్తి ఆమెను ప్రోత్సాహపర్చటమూ లేదు, ఆటంకమూ కలిగించటమూలేదు. ప్రతిరచనకు పారితోషికం వచ్చిందో, లేదోననిమాత్రం అడిగేవాడు. ఇదిమాత్రం సుమిత్రకు చికాకుగా ఉండేది. భార్య మంచిచెడులతోనూ, పరువుప్రతిష్ఠలతోనూ తనకేమీ సంబంధం లేనట్లు నిరామయంగా ఉండేభర్తనుచూస్తే బాధగా ఉండేది. ఒట్టి స్వార్థపరులు అనుకునేది. తనకు ఒకరి మెప్పు అవసరంలేదు. తనబాలు కోసం, తన చిత్తృప్తికోసం తను కష్టపడుతోంది అని తనకుతాను తృప్తిపడుతోంది. ఇప్పుడామెకు, అప్పుడప్పుడూ పాఠకుల ప్రశంసలుకూడా అందుతూనే ఉన్నయ్యి. అదే ఆమెకు కొండంతబలం.

* * *

నింగి అంతా నీలి మేఘాలు క్రమ్ముకున్నయ్యి. చిరుచలిగాలి చల్లగా మెల్లగా నిలిగింతలు పెట్టున్నది. అప్పుడో చినుకు, అప్పుడో చినుకూ పన్నీటి జల్లులాగా కురుస్తోంది. రాత్రి ఎనిమిదిగంటలయింది. మూర్తి ఊళ్ళోలేడు. పెందరాళే భోజనాలు అయిపోయాయి. బాబును ప్రక్కలో పేసుకుని పరున్నది సుమిత్ర. నిద్రాదేవి సుమిత్రమీద అలిగి ఆమడదూరం పారిపోయింది. సుమిత్రకు ఏమీ తోచటంలేదు. కిటికీదగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చున్నది. పెరట్లో జాజిపందిరి బిరగపూసింది. ఇవ్వాళే పూలు కొయ్యటానికి బద్ధకించి అల్లాగే వదిలేసింది. పూలన్నీ విచ్చి ఆకాశంలో చుక్కల్లాగా మెరిసిపోతున్నయ్యి. తమను ఆరోజుకు స్వేచ్ఛగా వదిలినందుకు, కృతజ్ఞతగా, సుమిత్రకు మెత్తని పరిమళాన్ని కానుకగా పంపుతున్నయ్యి. అల్లరి పిల్లగాలి అప్పుడప్పుడూ కిటికీలోంచి దూసుకువచ్చి సుమిత్రముంగురులు చెరిపేసి పారుతున్నది. ఆహ్లాదకరమైన చల్లనిరాత్రి, మత్తెక్కించే జాజిపూల పరిమళం, ఒంటరితనం, అన్నీ మిళితమై ఆమెలో మధురమైన ఊహలు రేకెత్తిస్తున్నాయి.

ఎదురుగుండా గోడమీద రాధామాధవుల చిత్రపటం మాధవుని. మధురాధరాల్లోంచి, వేణుగానం ప్రవహిస్తోంది. ఆ గానామృతాన్ని గ్రోలి, గ్రోలి, మత్తిల్లి, విశ్వమోహనుని వక్షంమీద అరమోడ్పు కన్నుల్లో వాలిపోయింది రాధ. ఆ చిత్రాన్ని తదేకంగా చూస్తోంది సుమిత్ర. ఆమెలో అవ్యక్తమైన భావలహరి పొంగులువారింది. రాధికా ప్రేమలోని మధురిమ, గోపాలదేవుని వేణుగానంలోని సమ్మోహనం, గోపాంగనల మోహజ్వాల ఊహించి, ఊహించి సుమిత్ర విచలితురాలై పోయింది.

నల్లనయ్య కన్నుల్లో ఎంత అల్లరిదనం! ఒక్క కడకంటి చూపులోనే లోకాలనన్నిటినీ తన పాదాక్రాంతం చేసుకోగలిగిన ఆ అల్లరి కన్నుల్లో ఎంత దివ్యతేజస్సు! శత కోటి సూర్యసమన్వితమైన ఆ మహా తేజస్సాలి పాదపంకజాల ముందు ప్రణమిల్లి, యోగ యోగీంద్రులకే లభ్యంకాని ఆ మృదు పాదపద్మాలు తన హృదయానికి హత్తుకుని, తన కన్నీళ్ళతో అభిషేకిస్తోంది. విశ్వమోహనుని మధు మురళీరవం, సోనలై, వానలై, అలలు అలలుగా ప్రవహించి తనను ముంచివేసి ఏ స్వర్లోకాలలోకో కొనిపోతోంది. తన చుట్టూ కాంతిపుంజం, తన ఎదుట

ఖచ్చితమే లెక్కువస్తే

యంత్రాలకు అవసరమగు విడి భాగములను త్వరగా ఖచితముగా పానపెట్టుటకు శ్రేష్ఠమైన వైవుల్యాంగల పానకాళ్ళు మిక్కిలి ముఖ్యం.

కార్బొరండమ్ యూనివర్సల్ వారు రకరకాల పానకాళ్ళు, ఇతర పానబట్టే పరికరాలు తయారుచేస్తారు. ఇవి మంచి వస్తువులను చౌకగా త్వరగా తయారుచేయుటకు పెద్ద పెద్ద సంస్థలకు ఉపయోగపడుతున్నాయి. విశిష్ఠతలోగాని, నిర్వహణలోగాని కార్బొరండమ్ యూనివర్సల్ వారి బాండెడ్ అబ్రేజివ్‌లను మించినవి లేవు.

నేడు 36 అంగుళాలవరకు వ్యాసంగల పెద్ద పెద్ద పానరాళ్లను తయారుచేసి సరఫరా చేయకలుగుచున్నాము. ఈ విధంగా మా కాదాదారులకు అన్ని శ్రేణులలోను విట్రిఫైడ్ & రెసినాయిడ్ పానరాళ్లను అందజేస్తున్నాము.

బాండెడ్ అబ్రేజివ్‌లు, పాన చక్రాలు, సెగ్మెంటులు, అరగదియు ఇటుకలు, పుల్లలు, పానరాళ్లు, వాల్వ్ గ్రైండింగ్ కాంపౌండు వగైరా.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: 52/53, జహంగీర్ స్ట్రీటు, మద్రాసు 1. టెలిఫోను 2941 (4 లైనులు). కార్డానా: తిరువత్తియూర్.

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు విలియంజాక్సు & కంపెనీ లిమిటెడ్. మద్రాసు-1. హైదరాబాద్ ఆఫీసు: నెం. 2, స్టేషనురోడ్.
మెసర్స్ హెచ్. ఎస్ కాక్స్ & కంపెనీ, ప్రైవేటు లిమిటెడ్, నెం. 24, కాంపార్టరో, బాంబే. ప్రత్యేకమైన బాటికిమాత్రము. Z6 01

గోపాల దేవుడు, దేవదేవుని పాదాలచెంత, తను స్త్రీ కాదు. పురుషుడూ కాదు. అద్వైతభావం అణువణువునా వ్యాపించి, భక్తి పారవశ్యంలో తాదాత్మ్యం చెంది, పారవశ్యంలో మునిగిపోయింది.

ధీరపమీరే – యమునాతీరే
వసతి వనే – వనమాలీ.

అప్రయత్నంగా సుమిత్ర పెదవుల్లోంచి పలువడుతోంది గానం. "ఏవమ్మాయీ! పదినా! నిద్రపోతూనే రాగాలాపన చేస్తున్నావే! రచయిత్రివి కదూ! అందుకనే ఈ ఉన్మాదం. ఇక చాలుగానీ పడుకో. తెల్లవారితే మాకు పరీక్షలుగదా! కాస్త ప్రశాంతంగా చదువుకోనిద్దామనీకు పుణ్యముంటుంది." కారద సుమిత్ర భుజాలపట్టుకు ఊపుతూంటే వాస్తవజగత్తులోకి వచ్చింది సుమిత్ర.

నింగినుంచి ఒక్కసారి వేల మూలినట్లు, చేతికందిన అమృతభాండం చేజారి, మధువంతా ఒలికిపోయినట్లు ఫీలయింది.

కారదను వంచి తలుపు వేసుకుని, తిరిగి కుర్చీలో కూర్చున్నది. శరీరమంతా విద్యుత్తు ప్రవహిస్తున్నట్లుగా వణికిపోతోంది. ఏదో కోరి తనను ప్రేరేపిస్తున్నది. క్షణంసేపు కళ్ళు గట్టిగా మూసుకున్నది.

వల్లకయ్య గాఢాలహారి కీర్తించి, కీర్తించి కవిపుంగవులు, అలసిపోయారు. తరగని గని గోపాలదేవుని చరిత్ర. నవనీతచోరుని అల్లరి పనులకు రూపులు దిద్దనిదే తన రచనలకు పరిణతి లేదు, తన జీవితానికి చరితార్థత లేదు.

బల్లమీద కాగితాలు రెపరెపలాడుతూ ఆహ్వానిస్తున్నాయి. కలం తీసుకుని బల్ల దగ్గర కూర్చున్నది సుమిత్ర.

* * *

పద్మబాంధవుని కాకపు మొదటగా లోకానికి తెలియచెప్పే ఘనత నాదే నన్నట్లుగా, గంభీరంగా తొలికోడి కూసింది.

ఉయ్యాల్లో పాపాయి మెసిలింతలాడుతున్నాడు. ఒక చేత్తో ఉయ్యాల ఊపుతూ సుమిత్ర వ్రాస్తున్నది.

కూరుపుచెన రాగరంజితమైంది. బాలభానుని రాకపు పక్షిసంతతి అంతా కిలకిలారావాలతో, జయజయధ్వానాలు చేస్తూ ఆకాశవీధిలో జలాబురులు పల్లుతున్నాయి. పిదుగుర్రాలతోడు, పూటాపూటగా వచ్చి తన నిశిత కిరణరవాలంతో, లోకానికి తమోనిమ్మకి కలిగించాడు. రాత్రి అంతా చల్లని శేరాజు కౌగిలిలో మైమరచి నిద్రించిన ప్రకృతికాంత బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని, అరమోడ్పుకన్నులతో మిసకరుణ్ణి చూసి, సిగ్గుతో తెల్లబోయింది.

సుమిత్ర వ్రాస్తూనే ఉన్నది.

"పదినా, పదినా, తెల్లవారి జాముసేపైంది. ఇంకా మొద్దునిద్రేనటే నే, నే," కారద తలుపు తట్ట, వేగా కాదుతున్నది.

స్టేషనికి పద నాయనా!

చిత్రకారుడు—శివవరప్రసాద్ (వైజాగ్)

సుమిత్ర వ్రాస్తూనే ఉన్నది.

పాపాయి లేచి విడుస్తున్నాడు. ఫాస్కులో నీళ్ళతో పాలుకలిపి, పట్టుకు, సుమిత్ర వ్రాస్తూనే ఉన్నది.

గడియారం ఎనిమిదిగంటలు కొట్టింది. బల్లమీద కాగితాలన్నీ పల్లముత్యాలతో అలంకరించుకుని పకపకలాడుతున్నయ్యి. కూడ్యయ్యా! నిట్టూరుస్తూ వెనక్కు జారబడింది సుమిత్ర. ఆ కాగితాలవంక చూస్తూ, ఒక్కరాత్రిలో ఇన్ని కాగితాలు వ్రాసాను. నేనేనా వ్రాసింది! జీవితంలో సాధించవలసిన అపూర్వ ఘనకార్య మేదో సాధించినట్లుగా, సంతృప్తిగా వాటివంక చూస్తోంది. ఆ మొగముఖంలో గర్వరేఖలు తొంగిచూస్తున్నయ్యి. సుందరంగా సుతిమెత్తగా 'రాధికా ప్రణయం' అని శీర్షిక వ్రాసి, రాధమ్మ మధుమాధవాలేకొక్క పడతరయ్యో, శ్యామసుందరుని పాదపద్మాలే నలిగిపోతరయ్యో అన్నంత మృదువుగా కాగితాలను పక్కకు పర్చి, తేలిక హృదయంతో కుర్చీలోంచి లేచింది సుమిత్ర.

"పదినా, ఇంకా తెల్లవారలేదుగా! అప్పుడే లేచావేం? ఇంకా స్నేహపు జపోక పోయావూ! పాపం, అర్ధరాత్రిదాకా సంగీత సాధన చేస్తున్నావయ్యో, నిద్రెల్లా పడుకుంటివే!" తన సి. యు. సి. నిద్దామనుకుంటూ మాటలోనే కొలకపోస్తూంది కారద. ఇక అత్తగారు తన అధికారం ఇంకా కొండుమెట్లు పైకి ఎగప్రాకినట్లుగా అధికారధ్వనియోగం చేస్తున్నది. సుమిత్రకు ఈ మాట [illegible] పిండటంలేదు, కడ్యోత్సాహం ఆమె నిండెల్లా ఆవరించి హుషారుగా తిరుగుతోంది.

* * *

ఒకరోజు పుస్తకాలపెట్టె పర్దుకుంటూంటే, తన పుస్తకాలలోకెల్లా మాణిక్యం లాంటి 'మధుమంజరి' పుస్తకం కనుపించలేదు. క్షణంసేపు, ఏమైందా అని ఆలోచనలో మునిగిపోయింది సుమిత్ర. అన్నట్లు పద్మ తీసుకువెళ్ళిందికదూ! అప్పుడే నెలా, రెండునెలలైంది. ఇంకా ఇవ్వనేలేదు. తను అన్నయ్యతో చెబ్బలాడి మరీ కొనుక్కున్నది పదిహేనురూపాయలుపెట్టి. తనకు ఎంతో ఇష్టమయింది. 'మధుమంజరి' పుస్తకం ప్రాణప్రదంగా చూచుకుంటోంది. పద్మ మరీ మరీ అడిగితే పోనీ స్నేహితురాలు గదా అని ఇచ్చింది. ఏమిటో ఈ పుస్తకాలు మూలంగా నెలమంటూలు కూడా పోతయ్యి. పుస్తకాలకు ఖర్చుపెయ్యకపోతే జాన్కు చదవాలనే పరవాణుకూడా పోగొట్టుకోవాలి. నేవాత్సుగా సంపాదించి చదువుకోవాలన్న ప్రలోభం ఏమిటో తనకు అర్థంకాదు. తన పుస్తకం విశ్వరూపాన్ని ధరించకముందే తనే పద్మగారి ఇంటికివెళ్ళి పుస్తకం తెచ్చుకోవాలి. స్నేహితురాలి ఇంటికి ఇయలా కదలింది. పద్మగారి ఇంటికి వెళ్ళిన సుమిత్ర పరంధామాలోనే అగిపోయింది. లోపల పద్మ, కి, కమల ముగ్గురూ కూర్చొనుకుంటూ పత్రికలు చదువుతున్నారు. ఇతర్ల మాటలు వినాలనే కుతూహలం

(తరువాత చదవండి)

దోషం లేకపోయినా, నాళ్ళమాటల్లో తన పేరే రెండుసార్లు వినిపించేసరికి ఏ మిటా అన్న కుతూహలంతో ఆగిపోయింది.

"సుమిత్ర వ్రాసినకథ 'రాధికాప్రణయం' రెండువారాలనుంచీ పత్రికలో వస్తోంది చదువుతున్నావు చేవీ?" కమల అంటోంది.

"ఆ! చదువుతూ నేవున్నాలే, అయి తే ముగింపు ఎల్లా ఉంటుందంటావు?"

"ఎల్లా ఉండేదేమిటి? ఆ కృష్ణుడితో ఈ రాధమ్మ ఊడాయిస్తుంది. లేకపోతే కొంత గ్రంథం జరిపి, సంగవాచిలాగా తప్పుకుంటుంది" పద్మ అన్నది.

"అవునుగాని పద్మా! ప్రతి రచనలోనూ, రచయిత వ్యక్తిత్వం కొంతయినా ప్రతిబింబిస్తుందంటారు నిజమేనా?"

"ఏమో బాబూ. మన కెందుకు, గోడలకు చెవులుంటయ్యిట. అయినా చూడూ! ఎంతో కొంత అనుభవం లేకపోతే, అంత వాస్తవంగా వ్రాయగలదా?"

"నిజమేనే! నువ్వు చెప్పింది. ఈవిడగారి పూర్వాశ్రమంలో కాస్త కొడుగడా!" పద్మ అన్నది. తక్కిన ఇద్దరూ ఖంగుల్న నవ్వారు.

"అయితే కృష్ణుడు ఎవరంటావు? పాపం పాతగాథలు తల్చుకుంటూ వ్రాసిందేమో!"

"అవునుగానీ, ఇల్లాటివ్రాతలు రాస్తూంటే ఆ మొగుడు ఎల్లా ఊరుకుంటాడో?"

ఇంక విన లేకపోయింది సుమిత్ర. తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది. అప్పుడే కొలిమిలోంచి తీసిన సుత్తితో, తన హృదయంమీద కొట్టుతున్నట్లు గిలగిలలాడిపోయింది. తన కాళ్ళక్రింద భూమి క్రుంగిపోతున్నట్లు, కాటిప్రమాణం సముద్రకెరటంవచ్చి తనను లోపలికి తీసుకుపోతున్నట్లు, ఏమిటో, ఏమిటో అవ్యక్తమైన పరిస్థితితో నీరసించిపోయి, తిరిగి వెళ్ళటానికి కూడా అశక్తురాలైంది. ఎల్లాగో తడబడుతున్న కాళ్ళతో ఇంటికి తిరిగివచ్చి, మంచంమీద వ్రాలిపోయి వెక్కివెక్కి ఏడ్చింది. గుండెలు బరువుతో క్రుంగిపోతున్నాయి. తనమీద ఇంత దుష్ప్రచారమా! తనకు మిత్రురాలిగానే ఉంటూ పద్మ ఇంత విషప్రచారం చేస్తున్నదా? తన భావాలను వ్యక్తీకరించే హక్కు తనకు లేదా! చివరికి భగవంతుణ్ణి భక్తిభావంతో ఆరాధించటమే తప్పా! నిలువెల్లా అనుమానమేగదా! మానవహృదయాలు ఎంత కుళ్ళిపోయినయ్యి. తనమీద ఇంత అనుమానమా! ఇంత పాపమా? సుమిత్ర ఆవేదన పడిపోతోంది. తన శక్తిఅంతా ఉపయోగించి, తనలోని పనికి భావాలన్నిటిని, ఏర్చి కూర్చి, కావ్యమాలగా, ఆ పవనమూర్తికంఠాన్ని అలంకరించాడని పొంగిపోయింది! తన రచన అన్నిటిలోకి మణిపూసలాంటి గోపాలకృష్ణుని చరిత్ర వ్రాశాక, తనకి ఇంక కావేంటుకే అర్హత లేదనుకున్నది. నల్లనయ్య అల్లరి పనులన్నీ తన కలంద్వారా చిందులు తొక్కించి పాఠకలోకానికి పంచిపెట్టానని గర్వించింది. తన రచనలన్నిటిలోకి రత్నాల గనిలాంటి రచన, తన హృదయంలో భక్తి మధువును చిరుజల్లులుగా కురిపించిన తన రచన, తన ప్రాణానికన్న మిన్న అయిన తన రచనమీదనా! ఇంత విషం కుమ్మరించారు? అంతకన్న, క్రూరంగా తనను ఖూనీచేసినా బాధపడకపోను. "అయ్యో! ఇప్పుడు నేనేమైపోను, శ్యామసుందరా? నీ చరిత్ర వ్రాసినందుకు నా జీవితం ధన్యమైందని మురిసినందుకు, నాకిది బహుమానమా తండ్రీ, ఈ అపవాదు భరించి నేనెల్లా బ్రతికి ఉన్నాను. నాహృదయం వెయ్యి వక్కలై పోదేమి?" గుండెల్ని రెండుచేతులతోనూ అదిమిపట్టుకుని ఆక్రోశించిపోయింది. సుమిత్ర కన్నీళ్ళను కాలువలుగా పారించి, పారించి అలసిపోయింది.

నాపకురిసిన రాత్రి నిశీథిలాగా ఉన్నది ఆమెహృదయం. లోకుల మాటలతో తనకేమిటి లెక్క; తన దారినంతా ముళ్ళకంపలు పరచి సంతోషించేవారిని చూసి తను భయపడటమేమిటని, తనను తాను ఎంతగా ఓదార్చుకున్నా తృప్తిపడలేకపోతోంది. తనను ఈ అపవాదుకు గురిచేసిన వారిమీద పగతీర్చుకోకపోతే తనకు శాంతి లేదని, అల్లాటివారికి బుద్ధి చెప్పటమే తనకర్తవ్యమనీ కృతనిశ్చయురాలైంది.

* * *

రాత్రి పదిగంటలు, ఇంట్లో అందరూ నిద్రలో మునిగిపోయారు. బాబుకు రెండు రోజుల్నించీ వళ్లు బాగాలేక పగలల్లా ఏడుస్తూనే ఉన్నాడు. ఇప్పుడే కాస్త నిద్రపోయాడు.

చీడపురుగులు అన్న కిర్రికతో తను వ్రాస్తున్న వ్యాసం, ఇంకో పదిపంక్తులు వ్రాస్తే పూర్తిఅవుతుంది. అవి పూర్తిచేసి తన గుండెలమీదనుంచి పెద్ద బరువు దిగినట్లుగా తేలిక పడుతుంది. ఆ వ్యాసం వెలువడితే, మానవ బురఖాలు తగిలించుకు తిరిగే ఈ పేరుపురుగుల మొహాలు వల్లపడి, సిగ్గుతో నేలకు వ్రాలిపోవాల్సిందే. సుమిత్ర కలం తీసుకున్నది.

నిద్రపోతున్న మూర్తి దగ్గరలున లేచి వచ్చి "నీ కన్నిసార్లు చెప్పాను! బుద్ధిలేదు. ఆ రాసుకు నేది పగలు వ్రాసుకోలేవు. పగలంతా పెత్తనాలుచేసి, అర్ధరాత్రిదాకా దీపం పెట్టుకు కూర్చుని నా దుంప తెంచుతావు. పగలంతా ఆఫీసులో కొట్టుకుకొట్టుకు వస్తే, రాత్రి అయినా కాస్త విశ్రాంతి లేకుండా, జేగంటలాగా దీపం పెట్టుకుని దిక్కుమాలిన రాతలు నువ్వూనూ. దీపం ఉంటే నాకు నిద్రపట్టదని తెలీదూ! పైగా ఈ దోమలు ఒకటి నా ప్రాణానికి. ఇంటెల్లి పాడీ నా రక్తమాంసాలని పీల్చుకు తింటున్నారు బాలదూ! ఈ దోమలకు కూడా నా నెత్తురుతో విందుచేస్తేగానీ నీకు తృప్తి లేదా! భార్యా విధుల్ని సక్రమంగా నెరవేర్చలేవుగా, ఇక లోకానికి నువ్వు కాపందేక మేమిటో! బాగానే అని ఇంకా ఊరుకున్నాను. ఇంకా ఆ కలం పుచ్చ ఏమి చేస్తావో! నీ బ్రతుకు ఈ రాతలు కూడా తప్పకయినయ్యి". గబుక్కున దీపం ఆర్పేశాడు మూర్తి. అతని చెయ్యితగిలి, బల్ల మీదఉన్న నీరా బుడ్డి ఒలికి, వ్యాసం జాడాపు పూర్తిచెయ్యబడిన కాగితాలన్నీ పల్లరంగు పూసుకున్నయ్యి. సుమిత్ర హృదయంలో నీరాలాంటి చీకటి అలముకున్నట్లు తూలాడుతూ పోయింది.

నేను ఆడదాన్ని కనకనే ఇన్ని అశాంతరాలు. భగవంతుడు మరచి చ్చినా, మానవులు పోర్చలేకపోతున్నారు. ఇంకేమంటిని ఎదిరించి తనేమి చెయ్యగలదు?

తనలో భావాలు కాగితంమీద పెట్టకపోతే తనకు మనశ్శాంతి లేదు. కానీ తన జీవితం అశాంతిగానే గడపాలనీ భగవంతుడు తన సుదుట వ్రాస్తే ఏమి చెయ్యగలదు ఇంక తన జీవితానికి సుఖం లేదు. చివరి భర్తకూడా ఇంత నిర్దాక్షిణ్యంగా అణగతొక్కితే ఇంక తన కేమిటి దారి. తనలోని భావాలు తనలోనే అణగిపోవాలి. అని వ్యక్తీకరించే మార్గమేలేదు. నాబ్రాంటి దురదృష్టవంతులు లోకంలో ఇంకా ఎందరున్నారోగదా! చేతిలో కలం జారి క్రింద పడిపోయింది. బల్లమీద వున్న తన స్వతంత్ర విగ్రహాముండు వాలిపోయింది. సుమిత్ర. ★

కోడలికితెచ్చిన ముప్పు

(31-వ పేజీ తరువాయి)

ఈ పాఠ్యాయుడు—ఆంజనేయుడు, భీముడు ఎవరి కొడుకులో చెప్పరా, గోపీ.

గోపీ—ఆంజనేయులువంగగిరి నాకు తెలియదండి. కాని, భీముడు మాత్రం మా ప్రక్కయింటి రామసాధంగారి అబ్బాయండి. ఈ వేళ ఇంట్లో కూర్చుండక ఇటికి రాలేదండి.

—కొల్లా భుజంగరావు, (రాపులపాలెం)